నిష్పక్షపాతంగా వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శుక్రవారం 24-05-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 46 రూ॥ 6.00



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888



# క్రాస్ ఓటింగ్ ట్రిక్కులే!

## చేతగాని వారు చెప్పేలెక్కలే!!

- క్రాస్ ఓటింగ్ మ్యాజిక్ కాదు!
- ఓటింగ్ లో లాజిక్ లేని పద్దు లేదు.
- రాజకీయ పార్టీలు ఎప్పుడు ఏది చెబితే జనం అది వింటారా?
- రాత్రికి రాత్రే ప్రజలు మనసు మార్చుకుంటారా?
- ఇంతకీ అలాంటి ఓటింగ్ సాధ్యమా!
- అదే నిజమైతే నెలల తరబడి ప్రచారాలెందుకు?
- కోట్లలో ఖర్చులెందుకు?
- ప్రజలు చాలా విజ్ఞులు.
- ఎన్నికలకు రెండు రోజుల సమయం సరిపోదా?
- డెబ్బై ఏళ్ల స్వతంత్రంలో ఎప్పుడు ఎవరిని ఎన్నుకోవాలో ఎన్నుకున్నారు.
- ఏ పార్టీని పక్కన పెట్టాలో పెట్టారు.
- క్రాస్ ఓటింగ్ అనే పదానికే అర్థం లేదు.
- ఆ మాటకే ప్రజల్లో విలువ లేదు.
- ఎవరు ఎన్ని చెప్పినా ఏది నమ్మాలో అదే నమ్ముతారు.
- ఎవరిని గెలిపించాలో వారినే గెలిపిస్తారు.
- ప్రజాస్వామ్యంలో ప్రజలే నిర్ణేతలు.
- ప్రజలే విజేతలు.
- నాయకులు ఎప్పుడూ సేవకులే...
- ప్రజల దయాదాక్షిణ్యాలతో గెలిచినవారే...
- ప్రజల చైతన్యం ముందు ఏ నాయకుడు గొప్ప వాడు కాదు.
- ప్రజలకు దారి చూపుతున్నామనుకుంటే అంతకన్నా మూరు?డు లేడు.

**హైదరాబాద్,నేటిధాత్రి:**

సహజంగా ఎలాంటి పొత్తులు లేకుండా ఒక రాజకీయ పార్టీ మరో రాజకీయ పార్టీకి ఓటేయమని చెబుతుందా? పొత్తుల్లో భాగంగా అదికారికంగా చెప్పడం వేరు. ఎలాంటి అవగాహన లేకుండా, లోపాయి కారి ఒప్పందం లేకుండా ఒక రాజకీయ పార్టీ మరో రాజకీయ పార్టీకి ఓటు వేయమని చెప్పడం జరుగుతుందా? అది సాధ్యమేనా? రోజుల తరబడి పొత్తుల గురించి ప్రజలకు చెప్పి, చెప్పి, ప్రచారం ఎంత చేసినా కొన్నిసార్లు పార్టీల మధ్య పొత్తుల గురించి సామాన్యులకు తెలియకపోవచ్చు. అలాంటిది రాత్రికి రాత్రి ఒక పార్టీ మరో పార్టీకి ఓటు వేయమని చెప్పడం అన్నది సాధ్యమయ్యే పనేనా? ఎక్కడైనా మా పార్టీకి వేయలేకపోతే మరో పార్టీకి వేయమని చెప్పడం అన్నది నిజంగా జరిగే ప్రక్రియేనా? అప్పుడు ఆపార్టీకి ఆత్మహత్యా సదృష్యం కాదా? ఆ పార్టీ తన మనుగడను తానే తుంచుకున్నట్లు కాదా? రాజకీయంగా తన




గొయ్యి తాను తీసుకున్నట్లు కాదా? ఎన్ని రోజులు ప్రచారమైనా, ఎంతటి ప్రచారమైనా ఆఖరు ఓటు దాకా మాకే పడాలని ఏ పార్టీ అయినా కోరుకుంటుంది. కాని క్రాస్ ఓటింగ్ చేయమంటూ ఎప్పుడూ చెప్పదు. కాకపోతే ఎన్నికల ప్రచారం సాగిన సమయంలోనే అధికారిక అవగాహన వుంటే తప్ప జరగదు. ఇంకా ఫలితాలు వెలువడని పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ, ప్రజలు తమ పార్టీని నమ్మడం లేదని తెలుసుకొని, బిజేపికి ఓట్లు వేయమని చెప్పినట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. నిజంగా అలాంటిది ఏమైనా జరిగిందా? అందుకు ఆధారాలున్నాయా? లేవు. కాని వున్నాయంటూ దుష్ప్రచారం సాగిస్తుంటారు. ఒక వేళ వుంటే ఎప్పుడో బైట పెట్టేస్తారు. ఇలాంటి వార్తలు ప్రత్యర్థి పార్టీలకు ఎంతో అవసరం. అలా ప్రచారం చేయడం తప్పు కాకపోవచ్చు. కాని నైతికత కాదు. అందువల్ల అలాంటి ఆడియోలు వున్నా, వీడియోలు వున్నా ఇప్పటికే బైటకు వచ్చేవి. కాని రాజకీయ నాయకులు పనిగట్టుకొని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేస్తుంటారు.



విశ్లేషలుగా చెలామణి అవుతున్న కొంత మంది సోకాల్డ్ స్వయం ప్రకటిత మేధావులు ఇలాంటి లేని పోని చర్చలు తెరమీదకు తెస్తారు. వాటిని కొంత మంది నాయకులు కూడా నమ్ముతుంటారు. అలాంటి ట్రాప్‌లో పడ్డ కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ ఏకంగా తాను ఓడిపోతున్నానంటూ ప్రకటన చేయడం ఒక్కసారి దుమారం రేగింది. క్రాస్ ఓటింగ్ ప్రకటన ఆయన నోటి నుంచి రావడంతో అనుమానం మొదలైంది. ఆయనకు కూడా తెలుసు. రాత్రికి రాత్రి అలాంటి ప్రచారం సాధ్యం కాదని, కాకపోతే జరిగి వుండొచ్చు? అన్న అబద్దాలు ఎవరైనా తొందరగా నమ్ముతారు. నిజానికి వినోద్ కుమార్ చెప్పినట్లు క్రాస్ ఓటింగ్ అన్నది నిజంగానే జరిగితే అది ప్రచారం సాగినంత కాలం మెల్లిగా చాప కింద నీరులా సాగాలే గాని, రాత్రికి రాత్రే జరిగేది కాదు. అయినా తన నియోజకవర్గ పరిధితో తన అనుచరులెవరో..తనతో వుంటూనే తన ప్రత్యర్థులెవరో.. తన పక్కనే వుంటూ గోతులు తీసేదెవరో వినోద్ కుమార్‌కు తెలియదా? ముందు జగ్రత్త పడొద్దా? ప్రపంచం మూలల్లో ఏం జరుగుతుందో కూడా చెప్పగలిగే వినోద్ కుమార్ తన పార్లమెంటు నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోయాడా? 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోయిన నుంచి ఐదేళ్లపాటు నియోజకవర్గం అభివృద్ది వదిలేశాడా? నిజంగా పట్టించుకుంటే ప్రజలు వద్దనుకున్నారా? బండి సంజయ్ ఐదు పైసలు పని చేయకపోతే, వినోద్ కుమార్‌ను ఎన్నుకునే అవకాశంవుంది. అప్పుడు క్రాస్ ఓటింగ్ అవసరం ఎందకు? ప్రజలు వినోద్ కుమార్ వ్యతిరేక వర్గం ఏది చెబితే అది వినే పరిస్థితుల్లో



ప్రజలుంటారా? ఎక్కడ అనుమానం వచ్చింది? ఎందుకు వచ్చింది? ఇలాంటి ప్రచారం ఎలా మొదలైంది. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంతో క్రాస్ ఓటింగ్ జరిగింది. ఇది రాష్ట్రంలో పెద్దఎత్తున సాగుతున్న చర్చ. అసలు క్రాస్ ఓటింగ్ అంటే ఏమిటి? దీనికి ఎవరి వద్ద సమాదానం లేదు. వుండదు. కేవలం ఎన్నికల కోసం అప్పుడప్పుడు మాత్రమే వాడే పదం. అంతే తప్ప దానికి సరైన నిర్వచనం లేదు. చెప్పిన వారు లేరు. కాకపోతే ఓ పార్టీకి పడాల్సిన ఓట్లు మరో పార్టీకి పడ్డాయి..ఇది కొందరు చెప్పే లాజిక్. శాసనసభ, పార్లమెంటు ఎన్నికలు ఒకేసారి వచ్చినప్పుడు ఓటర్లు రాష్ట్ర శాసనసభకు ఓ పార్టీని ఓటేస్తే, పార్లమెంటు విషయంలో మరోపార్టీకి ఓటేస్తారు అని చెప్పేది మరో లాజిక్. అంతకు మించి ఎలాంటి లెక్కలు చెప్పరు. దానికి సరైన ఆదారాలు లేవు.



ప్రతిసారి ఎన్నికల ముందు ఒక మాట..ఎన్నికల తర్వాత మరో మాట... ఫలితాల నాడు మరో కొత్త ముచ్చట చెప్పడం పార్టీలకు అలవాటు. మీడియాకు అలవాటు. కాని అసలు విషయం ఎవరూ చెప్పరు. అసలు ప్రజలు క్రాస్ ఓటింగ్ ఎందుకు చేస్తారు? ప్రజలకు ఆ అవసరం ఏముంటుంది? ఇది అసలు మనం చర్చించుకోవాల్సిన అంశం. ఎవరు ఎన్ని చెప్పినా ఒక్కసారి ప్రజలు నిర్ణయించుకున్న తర్వాత ఎవరికి ఓటు వేయాలో..వారికే వేస్తారు. అంతే తప్ప హరిహర బ్రహ్మోధులు దిగి వచ్చి చెప్పినా వినరు. ఇక పోతే ఎవరు డబ్బులు ఎక్కువ ఇస్తే వారికే ఓటు వేస్తారనేది కూడా పచ్చి అబద్ధం. కాకపోతే డబ్బులు ఇవ్వడం పార్టీలు, నాయకులు అలవాటు చేశారు. తీసుకోవడం ప్రజలు నేర్చుకున్నారు. నాయకులు పంచే సొమ్ము కూడా మనదే అనే స్థాయికి కూడా చేరుకున్నారు. ఇది కూడా రాజకీయ పార్టీలే ప్రజలకు నేర్పుతున్నాయి. ఎవరెంత ఇచ్చినా తీసుకోండి..ఓటు మాత్రం మాకే వేయండి అని నాయకులు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ప్రజలు కూడా అనుసరించడం నేర్చుకున్నారు. ఇదిలా వుంటే క్రాస్ ఓటింగ్ చేయమంటే చేస్తారా? మాకు కాకుండా మరో పార్టీకి వేయమంటే వేస్తారా? రాత్రికి రాత్రి సినారియో మార్చే అవకాశం వుంటుందా? ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పడాల్సిన ఓట్లు బిజేపికి పడ్డాయన్నది కొందరు పనిగట్టుకొని చేస్తున్న ప్రచారం. అంతెందుకు కరీంనగర్ పార్లమెంటు స్థానానికి పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎంపి వినోద్ కుమార్ చెప్పిన లాజిక్ ఏమిటో ఆయనకే తెలియాలి. ఎన్నికల్లో అంతటి పండితుడే అయితే ఇన్ని రోజులు ఏంచేసినట్లు? ప్రజల మనసు ఎందకు చూరగొనలేకపోయినట్లు? క్రాస్ ఓటింగ్ జరిగిందని ఆయనకు ఎలా తెలుసు. ముందు ఎందుకు తెలియలేదు. కనీసం మూడు నెలల కాలంగా ప్రజల్లో వుంటున్నారు. ప్రచారం కూడా చేసుకుంటున్నారు. ప్రజల చేత మాట తీసుకుంటున్నాడు. ఊరూరు తిరిగి ప్రచారం చేశాడు. ఎన్నికలవేళ కోట్లు ఖర్చు చేశాడు. తీరా ఫలితాలు రాకముందే జోస్యం చెబుతున్నాడు. ఓ వైపు బిఆర్ఎస్ అధినత కేసిఆర్ మాకు పదమూడు సీట్లు వస్తాయంటూ ప్రకటనలు చేస్తున్నాడు. వినోద్‌కుమార్‌తాను ఓడిపోతున్నానని ప్రకటిస్తున్నాడు. ఇందులో ఎవరి మాట ప్రజలు నమ్మాలి. అలాగే ఎన్నికలకు సరిగ్గా ఒక్క రోజు ఏ పార్టీ అయినా తమకు ఓటు వేయమని చెబుతుందే గాని, వేరే పార్టీకి ఓటు వేయమని చెప్పడ ఏమిటి? స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇది కొంత వరకు సాధ్యం. ఎందుకంటూ తక్కువ ఓటర్లు వుంటారు. ఊర్లు కావడంతో ఒక్కరోజు ప్రచారం చాలు. కాని పార్లమెంటు ఎన్నికల్లో కూడా ఇలాంటివి సాధ్యమేనా? ఇక్కడ మరో మాట చెప్పుకోవాలి. క్రాస్ ఓటింగ్ అన్న పదం ఇప్పుడు పుట్టింది కాదు. ఎన్నికలు పుట్టిన నాడే పుట్టిన పదం. ఇప్పుడంటే సమాచార సాధనాలు చేతిలో వున్నాయి. సెల్‌ఫోన్ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. అయినా ఎంత మందికి చేయగలరు. మరి గతంలో ఏలాంటి సమచార వ్యవస్థ లేదు. అప్పుడు కూడా ఇదే చెప్పారు. అంటే ఇదంతా ట్రాష్. తమ పార్టీకి ఓటు వేయమని చెప్పినా వినని, ప్రజలు మరో పార్టీకి ఓటు వేయమని చెబితే వింటారా? ఇది విచిత్రమైన వాదన. రాజకీయ పార్టీలు అన్నవి చేతులెత్తేయడం అన్నది ఎక్కడా జరగదు. ఒక వేళ అభ్యర్థులు తమకు అనుకూలంగా పరిస్థితి లేదని గ్రహించినప్పుడు లోపాయి కారి ఒప్పందాలు ముందే చేసుకునే అవకాశం వుంది. అప్పుడు కొన్ని రోజులు మందు మాత్రమే ఇలాంటివి సాధ్యం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# తిరుమలలో శ్రీ బాలాజీ వాకింగ్ టీం సభ్యులు



**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి పట్టణానికి చెందిన శ్రీ బాలాజీ వాకింగ్ టీం సభ్యులు ప్రతినెల పౌర్ణమి నాడు తిరుమలలో శ్రీవారిని దర్శించుకుంటామని అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు తెలిపారు తిరుమల వెళ్ళిన వారిలో శ్రీకృష్ణ ప్రింటర్స్ యజమాని వెంకటరమణ కలకొండ శ్రీధర్ నరహరి నరేష్ కటకం పరమేష్ గంధం రాజు పోలిశెట్టి మురళి మారం విజయ్ రైస్ మిల్ యజమాని కలకొండ కిషోర్ నరసింహ తదితరులు ఉన్నారని శ్రీకృష్ణ ప్రింటర్స్ యజమాని వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు

# పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తాం



**మంచిర్యాల జిల్లా, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 286 కేంద్రాలలో ఇప్పటి వరకు 15, 839 మంది రైతుల నుంచి 1. 05 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రైతుల వివరాలు ట్యాబ్ లో నమోదు చేస్తూ రూ. 122. 03 కోట్ల మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు.

# నాగబందిని సన్మానం చేసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు



**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి పట్టణంలో శంకర్ గంజిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి నాగబంది యాదగిరి పాల్గొన్నారు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ నిర్వాహకులు న్యాయవాది ధార వెంకటేష్ దాచ లక్ష్మీనారాయణ ఈపూరి వెంకటేష్ ఘనంగా సన్మానించారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.


# వాహన తనిఖీలో పట్టుబడ్డ గంజాయి



**భద్రాచలం. నేటిధాత్రి :**
సారపాకలో 21వ తేదీన సాయంత్రం బూర్గంపాడు ఎస్సై సుమన్ వారి సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించగా సాయంత్రం 6:30 అవుతున్న సమయంలో ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై భద్రాచలం వైపు నుండి అనుమానస్పదంగా అత్యధిక వేగంతో వాహనాన్ని తోలుతూ వస్తుండగా అతివేగంతో వెళున్న వాహనాన్ని సారపాకలోని పల్లె ప్రకృతివనం దగ్గర అడ్డగించి ఆపగా ఆ వ్యక్తి దగ్గర ఉన్న బ్యాగులను సోదా చేయడంతో 15.15 కేజీల గంజాయి ఆ బ్యాగులో లభించడంతో అతని వివరాలు పోలీస్ అధికారులు తెలుసుకొనడంతో ఆ వ్యక్తి పేరు తునికి లక్ష్మయ్య (లక్ష్మణ్) తండ్రి రాములు, వయసు 23 సంవత్సరాలు కులము ఎస్టి కోయ, వృత్తి కూలి అల్లిగూడెం గ్రామం, చింతూర్ మండలం అని ఆ వ్యక్తి తెలియజేయడంతో ఆ వ్యక్తి వద్ద ఉన్న గంజాయి మొత్తం 15.15 కేజీలు, స్వాధీనం చేసుకున్న పోలీస్ అధికారులు దాని విలువ సుమారు 3లక్షల 78, వేల 750 రూపాయలుగా ఉంటుంది అంచనా వేసి అతని వద్ద నుండి టీఎస్ 28 జై 9173 నెంబర్ గల పల్సర్ మోటార్ సైకిల్ ను ఆ ద్విచక్ర వాహనం పై ఉన్న ముగ్గురు వ్యక్తులను వారి వద్ద ఉన్న ఒక మొబైల్ ఫోన్ సీజ్ చేసి, ముగ్గురి మీద కేసు నమోదు చేసి, ప్రధాన నిందితుడిగా ఉన్న తునికి లక్ష్మణ్ ని రిమాండ్ నిమిత్తం కోర్ట్ లో హాజరు పరిచినట్టుగా బూర్గంపాడు ఎస్సై సుమన్ పత్రికా ప్రకటనగా తెలియజేశారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

**–సర్పంచుల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి**



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు చేసి నేటికీ బిల్లులు అందక..నానా ఇబ్బందులు పడుతున్న సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సర్పంచుల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షులు చదువు అన్నారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి అనే ఆకాంక్షతో వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, వీధిలైట్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, క్రీడా ప్రాంగణాలు మొదలగు అనేక కార్యక్రమాలు విడతలవారీగా చేపట్టి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారన్నారు. ఎంతో కష్టపడి గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన సర్పంచుల బిల్లుల చెల్లింపులో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం వహిస్తూ..సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. పెండింగ్ బిల్లుల విషయమై ప్రజా ప్రతినిధుల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దగ్గర పడుతున్న నేపథ్యంలో సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఫైర్ సేఫ్టీ నిభందనలు పాటించని ఐటీఐలపై చర్యలు తీసుకోవాలి



**మంచిర్యాల జిల్లా, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లాలో ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని ప్రైవేట్ ఐటిఐలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అగ్నిమాపక అధికారి దేవేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల వంశీ మాట్లాడుతూ ఐటీఐల యాజమాన్యాలకు ఫీజులపై శ్రద్ధ విద్యార్థుల రక్షణపై లేదని తెలిపారు. ఫైర్ సేఫ్టీ లేని ఐటీఐ లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిజామాబాద్ జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు స్పెషల్ క్లినిక్




**నిజామాబాద్ జిల్లా, నేటిధాత్రి :**
తెలంగాణలో హైదరాబాద్ తర్వాత ట్రాన్స్ జెండర్లకు నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి లో ఓపి సేవలు అందుబాటులోకి వచ్చాయని, జిల్లాలోని ప్రతి ఒక్క ట్రాన్స్ జెండర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండవ అంతస్తులో ట్రాన్స్ జెండర్ల ప్రత్యేక ఓపి క్లినిక్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు నిత్యం ఎన్నో రకాల ఆరోగ్య సమ స్యలతో ఇబ్బందులు పడి ఎక్కడ తమ ఆరోగ్య సమస్యలు ఏ డాక్టర్‌కు ఏ ఆసుపత్రిలో చూపించుకోవాలో తెలియక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు.. వారి కోసం చక్కని పరిష్కా రం చూపే విధంగా ఈ ఓపి సెంటర్ ను ప్రారంభించడం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ ప్రతిమ రాజు సంవత్సరం పాటు ఈ క్లినిక్ కోసం ఎంతో కష్టపడి పని చేశారని వారి కష్టానికి ఈరోజు ఫలితం దక్కిందన్నారు. జిల్లాలోని ట్రాన్స్ జెండర్లు నిర్భయంగా ఇకనుండి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పటికీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య చెకప్ చేసుకోవాలని సూచించారు ఏ ఒక్కరు కూడా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడొద్దని ఆమె కోరారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన చికిత్స కోసం వస్తే తమ ఆరోగ్య సమస్యలు ఎక్కడ బయట పడతాయోనని కొందరు భయపడతారని అలాంటి భయ పడాల్సిన అవసరం ఏమీ లేదని మీ ఆరోగ్యపరమైన వివరాలను పూర్తిగా గోప్యతను వైద్యు లు, ఆసుపత్రి సూపర్డెంట్ బాధ్యత వహించి మీ వివరాలను ఎవరికి తెలియనివ్వకుండా ఉంచుతారన్నారు. అనంతరం సూపరింటెంట్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నామని ఇకనుంచి ట్రాన్స్ జెండర్లకు కూడా ప్రత్యేకంగా ఓ పి వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకో వాలని ఆమె కోరారు..

# ఏవైఎస్ ఆధ్వర్యంలో ఘనంగా గౌతమ బుద్ధుని 2568వ జయంతి వేడుకలు



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గురువారం రోజున అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ గౌతమా బుద్ధుడు బోధిసత్వుడిగా జన్మించి సమాజానికి ధర్మమార్గాన్ని చూపి గొప్ప గురువు అయ్యారని, దేశంలోని ప్రజలు మహిళలు సమానత్వంతో కలిసి ఉండాలని గౌరవంతో జీవించుటకు వారిని చైతన్య వంతులను చేయాలని ఎంతో క్రృషి చేశారని, జీవకోటికి ప్రేమ తత్వాన్ని బోధనలు చేసి, సంపాదన, జీవితం శాశ్వతం కాదు మంచితనం ఒక్కటే శాశ్వతంగా నిలుస్తుందన్నారు. బాల్యం లోనే బాణం దెబ్బ కు విలవిల లాడిన పావురం ను కాపాడినాడని తెలిపారు, రెండు రాజ్యాల మధ్య నదీజలాల వివాదాన్ని చర్చల ద్వారా పరిష్కరించాడన్నారు. తాను జ్ఞానం పొందిన బోధి వృక్షం పేరు వచ్చేలా స్థిర పడినాడని తెలిపారు. తనను ధిక్కరించి వెళ్లిన వారినే తన బోధనల ద్వారా శిష్యులుగా చేసుకున్నారని చెప్పారు. ఆనాటి విశ్వ సుందరి, రాజు నర్తకి గణిక వృత్తిలో వున్న "అమ్రపాలి'నిని బౌద్ధ బిక్షుణిగా మార్చి నాడని తెలిపారు. త్రిరత్నాలను, పంచశీలను, అష్టాంగ మార్గంను బోధీంచినాడని, కులాన్ని వర్ణాశ్రమ ధర్మాలను నిరశించటమే కాక84 వేల ప్రవచనాలు చేసిన మహనీయుడు గౌతమ బుద్ధుడులి అని తెలిపారు. ఈ మహనీయుడు దేశానికి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని ,ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్, శ్రీనివాస్, గుర్రపు రాజమౌళి నాయకులు మైదం మహేశ్, కట్కూరి మొగిలి, గడ్డం సదానందం, కింసారపు సంధ్య, ప్రతాప్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**రంగారెడ్డి జిల్లా, నేటిధాత్రి :**
రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండల పరిధిలోని జగ్గారెడ్డిపల్లి గ్రామ శివారులో గురువారం ఉదయం ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మల్లేష్ (35)తన పని నిమిత్తం ఆమనగల్ పట్టణ కేంద్రానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి తన బైక్‌పై వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది..జంగారెడ్డి పల్లి గ్రామ సమీపంలోకి రాగానే ఎదురుగా వచ్చిన మహేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొన దంతో మల్లేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతునికి భార్య,ఇద్దరు పిల్లలున్నారు. మృతుడి భార్య వరలక్ష్మి గ్రామంలోని అంగన్వాడీ ఆయాగా విధులు నిర్వహిస్తున్నారు. మృతి చెందిన మల్లేష్ ను పోస్టుమార్టం నిమిత్తం కల్వ కుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు..

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు పొలం పెల్లి శంకర్**



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ల పెల్లి మండలం ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని మండల అధ్యక్షుడు పొలంపల్లి శంకర్ ఒక ప్రకటనలో కోరారు తీన్మార్ మల్లన్న అంటేనే పేదవాడు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని అన్నారు ఎన్నో అవంతరాలు అడ్డంకులు ఎదురైన ప్రజల పక్షాన నిలబడి పోరాడగల నాయకుడు అన్నారు తీన్మార్ మల్లన్న చట్టసభల్లో అవకాశం ఇస్తే రాబోయే రోజుల్లో పట్టబద్రులకు అన్ని విధాలుగా అవకాశాలు కల్పిస్తాడని జరగబోయే ఉప ఎన్నికల్లో పట్టభద్రుల మొదటి ఓటును వేసి మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు తీన్మార్ మల్లన్న హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పంపిణీకి సిద్ధంగా పచ్చిరొట్ట (జీలుగ) విత్తనాలు



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు అందుబాటులోకి జీలుగ విత్తనాలు తీసుకువచ్చామని జైపూర్ ఏఈఓ కొమురయ్య తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా 60 శాతం సబ్సిడీతో జీలుగా విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 30 కిలోల జీలుగుగా విత్తనాల బస్తాకు రూ. 1116 సబ్సిడీ పోను రైతులు మిగతా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. జీలుగా విత్తనాలు అవసరమైన రైతులు పట్టాదారు పాస్ పుస్తకంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రైతు సేవ కేంద్రం జైపూర్ నందు సంప్రదించి జీలుగ విత్తనాలు తీసుకోగలరని జైపూర్ ఏఈఓ ఎస్. కొమురయ్య రైతులకు సూచించారు.

# నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్స్ ఫోరం జిల్లా చైర్మన్



**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి :**
హాలియా మున్సిపాలిటీ స్థానిక 11వ వార్డు హాలియా పబ్లిక్ స్కూల్ నందు వీరయ్య నగర్ వాస్తవ్యులు బొల్లెంపల్లి గోవింద –రమణల చిన్నారులు (ఇస్రం మల్లయ్య–కాశమ్మల మనమరాండ్లు) చిరంజీవిలు కీర్తి, హన్సికల నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు స్థానిక కౌన్సిలర్ హాలియా మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ నల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిల్స్ ఫోరం చైర్మన్ వర్ర వెంకటరెడ్డి, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాకునూరి చిననారాయణ,బాణావత్ నారాయణ నాయక్, బుడిగపాక వెంకటయ్య.

# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లనను గెలిపించుకుందాం

**దళిత నాయకుడు గుగ్గిళ్ల సురేష్ మాదిగ**



**మంగపేట, నేటిధాత్రి :**
రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజల, యువత కోసం ప్రతి నిత్యం శ్రమిస్తున్న తీన్మార్ మల్లన్న కు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలి తెలంగాణ రాష్టం లోనీపేదల నిరుద్యోగల కోసం నిలబడి పోరాడి మాట్లాడిన తీన్మార్ మల్లన్న, సీరియల్ నంబర్ రెండోవ నంబర్ మీద మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మనం గెలిపించుకోవాలని కోరుకుంటున్నాను అని మంగపేట మండల దళిత నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ పట్టభద్రులతో మాట్లాడడం జరిగిందిఈ సమావేశంలో పున్నేం భాస్కర్, దర్ర సతీష్, తరుణ్, లవయ్య, వినోద్, కోలుకుల సతీష్, బోడ సతీష్, బోడ పుల్లయ్య, బేత నర్సింహారావు, రోహిత్, బోడ రామకృష్ణ, తదితరులు పాలుగోన్నారు.

# ఘనంగా హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం

**సామూహిక సత్యనారాయణ వ్రతాలు మహా అన్నదానం**




**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలోని ఘనప సముద్రం కట్ట పైన ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కాలం నాటి దక్షిణముఖ ఆంజనేయస్వామి 52వ వార్షికోత్సవం సందర్భంగా 150 హనుమాన్ మాల ధారణ గురువారం ఘనంగా నిర్వహించారు ప్రతి సంవత్సరం పౌర్ణమి పర్వదినం సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని దుగ్యాల అమృత ఆగమ రావు, దుగ్యాల స్వరూప వెంకటనారాయణ



దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలతో పాటు హనుమాన్ మాల ధారణ భక్తులకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు అనంతరం వేద పండితులు ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మండల కేంద్రంలో పర్యటించిన స్పెషల్ కమిషనర్ సైఫ్ ఉల్లా ఖాన్



**జైపూర్, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో గురువారం రోజున స్పెషల్ కమిషనర్ సైఫ్ ఉల్లాఖాన్ ఆర్ డి (ఐఎఫ్ఎస్) ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన జైపూర్ మండల కేంద్రంలోని సెనిగ్రేషన్ షెడ్లను పరిశీలించి పాటించవలసిన తగు సూచనలను తెలియజేసి తగు జాగ్రత్తలు తీసుకుంటూ సేంద్రియ ఎరువు పద్ధతిని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. తడి చెత్త పొడి చెత్త మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను వేరువేరుగా శుద్ధి చేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అధికారులు ఎల్లవేళలా ఈ కార్యక్రమాలన్నింటినీ పర్యవేక్షిస్తూ పనులు జరిగేలా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ, డిపిఓ, ఎంపీడీవో, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రెటరీ పలువురు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల జిల్లా ఉపాధ్యక్షుడిగా కైరి శ్రీనివాస్ గౌడ్



**మంచిర్యాల, నేటిధాత్రి :**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో జాతీయ మానవ హక్కుల సంగం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రేగుంట ప్రవీణ్ కుమార్ అధ్యక్షనలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణకు ఎల్లవేళలా ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా కైరి శ్రీనివాస్ గౌడ్ ను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు ఇట్టి కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షుడు పెసర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు : ఏడీఏ

**నిర్మల్ జిల్లా, నేటిధాత్రి :**
నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠినచర్యలు తీసుకుంటామని నిర్మల్ జిల్లా వ్యవసాయ అధికారి ఏడీఏ అంజి ప్రసాద్ అన్నారు. గురువారం తానూర్లోని ఎరువుల దుకాణంలో ఆయన తనిఖీలు నిర్వహించారు. రికార్డులు, ఎరువులు పరిశీలించారు. లూజు విత్తనాలు ఎవరు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో పాటు ఏస్ఐ సందీప్, ఏవో గణేశ్, ఏఈవో అంబదాస్, నవీన్ ఉన్నారు.



# అధ్యక్ష ఎన్నికల్లో నా ఓటు ట్రంప్‌కే స్పష్టం చేసిన నిక్కీ హేలీ


రిపబ్లికన్ పార్టీ కీలక నేత, భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ కీలక ప్రకటన చేశారు. మొన్నటి వరకూ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం రిపబ్లికన్ పార్టీ తరఫున డొనాల్డ్ ట్రంప్ కు గట్టి పోటీనిచ్చిన హేలీ.. ఇప్పుడు ఆయనకే జై కొట్టారు. నవంబర్‌లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కే తన మద్దతు అని ప్రకటించారు. అధ్యక్ష ఎన్నికల్లో తన ఓటు ట్రంప్‌కే అని స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో హేలీ ఈ ప్రకటన చేశారు. 'విధానాల విషయంలో డొనాల్డ్ ట్రంప్ పరిపూర్ణంగా కనిపించడంలేదు. ఇదే విషయాన్ని నేను చాలాసార్లు స్పష్టంగా చెప్పాను. ట్రంప్ విధానాలు సంపూర్ణంగా లేకపోయినప్పటికీ ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ మాత్రం ఓ విపత్తు. కాబట్టి నేను ట్రంప్‌కే మద్దతిస్తా. నా ఓటు ఆయనకే' అని హేలీ స్పష్టం చేశారు. కాగా, రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో డొనాల్డ్ ట్రంప్‌కు నిక్కీ హేలీ గట్టి పోటీ ఇచ్చిన విషయం తెలిసిందే. కొన్ని నెలలపాటు ట్రంప్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రైమరీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇద్దరూ తీవ్ర స్థాయిలో విమర్శలు చేసుకున్నారు. దీంతో ఎన్నికల సమయంలో రిపబ్లికన్ పార్టీ రెండుగా చీలిపోతుందని అంతా ఊహించారు. అయితే, అనూహ్యంగా రెండు నెలల క్రితం అధ్యక్ష రేసునుంచి తప్పుకుంటున్నట్లు హేలీ ప్రకటించారు. ఆ తర్వాత అధ్యక్ష ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇస్తారన్న విషయంపై గత కొంతకాలంగా మౌనంగా ఉన్న హేలీ.. ఎట్టకేలకు ట్రంప్‌కే జై కొట్టారు.


# అమెరికాలో మరో వ్యక్తికి బర్డ్ ఫ్లూ..! కంటి నమూనాల్లో పాజిటివ్..!





మరో వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకింది. అమెరికాలో ఓ వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకడం ఇది రెండోసారి. మిచిగాన్‌లోని ఓ రైతుకు ఈ బర్డ్‌ఫ్లూ సోకినట్లుగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ పేర్కొంది. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ఎ5చీ%1 సోకిన వ్యక్తి డెయిరీ ఫామ్‌లో పని చేస్తున్నట్లుగా తెలిపింది. సదరు వ్యక్తిలో స్థానిక అధికారులు బర్డ్‌ఫ్లూ లక్షణాలను గుర్తించినట్లు సీడీసీ పేర్కొంది. బాధితుడి రెండు రెండు శాంపిల్స్ సేకరించామని.. ఒకటి ముక్కు నుంచి, మరొకటి బాధితుడి కంటి నుంచి సేకరించినట్లు పేర్కొంది. ముక్కు నుంచి తీసిన శాంపిల్‌ను రాష్ట్ర ఆరోగ్య శాఖ ల్యాబొరేటరీకి పంపగా, ఇన్‌ఫ్లుఎంజా వైరస్ నెగిటివ్‌గా తేలింది. కంటి నమూనాను సీడీసీకి పంపగా.. అక్కడ ఏ 5) వైరస్‌గా నిర్ధారించారు. మళ్లీ నాసికా నమూనాను సేకరించి సీడీసీకి పంపారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి బాగనే ఉందని ఎండీహెచ్‌ఎస్ పేర్కొంది. ఇంతకు ముందు తొలిసారిగా ఏప్రిల్‌లో టెక్సాస్ ఓ వ్యక్తికి బర్డ్‌ఫ్లూ పాజిటివ్‌గా తేలింది. ఈ వ్యక్తి సైతం బర్డ్‌ఫ్లూ సోకిన ఆవులకు దగ్గర ఉండడంతో సోకినట్లుగా గుర్తించారు. ఆవుల నుంచి మనిషికి బర్డ్‌ఫ్లూ సోకిన మొదటి కేసు ఇదే. వ్యక్తి శరీరంలో కనిపించే వైరస్ దాదాపు టెక్సాస్‌లోని ఆవులు, పక్షులలో కనిపించే వైరస్‌లానే ఉంటుందని పేర్కొన్నారు. దీన్ని నివారించేందుకు పౌల్ట్రీ, డెయిరీ ఫామ్‌లలో పనిచేసే వ్యక్తులు ఫ్లూ టీకాలు వేయాలని ఎండీహెచ్‌హెచ్‌ఎస్ సూచించింది.

# ముంబై విమానాశ్రయంలో 11 కిలోల బంగారం స్వాధీనం







ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది . విమానాశ్రయంలో జరిపిన తనిఖీల్లో పలువురు ప్రయాణికుల నుంచి అక్రమంగా తరలిస్తున్న రూ.7 కోట్ల విలువైన బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకుఎమన్నారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిపిన తనిఖీల్లో మొత్తం 24 కేసుల్లో 11.40 కిలోల బంగారం పట్టుబడింది. వీటితోపాటు పలు ఎలక్ట్రానిక్స్ వస్తువులను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం, వస్తువుల విలువ రూ.7.46 కోట్లుగా అంచనా. బట్టలు, శానిటరీ ప్యాడ్స్, ట్రాలీ, లోదుస్తులు వంటి ఇతర ప్రదేశాల్లో బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించి పట్టుకున్నారు. ఇద్దరు ప్రయాణికుల్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



# నైట్ విజన్ గగుల్స్‌తో తొలిసారి విమానాన్ని దించిన భారతీయ వాయుసేన


**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
భారతీయ వాయు సేన కొత్త చరిత్ర సృష్టించింది. తొలిసారి నైట్ విజన్ గగూల్స్‌ను వాడి.. రాత్రి పూట విమానాన్ని ల్యాండ్ చేసింది. ఈస్టర్న్ సెక్టార్‌లో విమానాన్ని దించారు. రాత్రి పూట పెట్టుకున్న కంటి అద్దాలతో(ఎన్‌వీజీ) విమానాన్ని ల్యాండ్ చేసిన దృశ్యాలను ఐఏఎఫ్ తన ఎక్స్ అకౌంట్‌లో షేర్ చేసింది. ఐఏఎఫ్ సీ-130జే విమానం.. ఎన్‌వీజీ ఆధారంగా ల్యాండ్ అయినట్లు పేర్కొన్నది. ఈస్టర్న్ సెక్టార్‌లో ఉన్న అడ్వాన్స్‌డ్ ల్యాండింగ్ గ్రౌండ్‌లో ఆ విమానాన్ని దించారు. ఈస్టర్న్ సెక్టార్ కింద ఈశాన్య రాష్ట్రాలు ఉంటాయి. ఒడిశా, జార?ండ్, సిక్కిం, వెస్ట్ బెంగాల్, బీహార్ కూడా ఉన్నాయి. చైనా, నేపాల్, భూటాన్, మయన్మార్, బంగ్లాదేశ్ తో ఉన్న 6300 కిలోమీటర్ల బోర్డర్.. ఈస్టర్న్ సెక్టార్ కిందకు వస్తుంది. నైట్ విజన్ గగూల్స్ టెక్నాలజీ ద్వారా .. వాయు సేన ఇప్పుడు మరింత సురక్షితమైన, శక్తివంతమైన రీతిలో పనిచేయనున్నది. వెలుతురు తక్కువ ఉన్న సమయాల్లో, రాత్రి పూట సెర్చ్ ఆపరేషన్లు చేపట్టేందుకు ఇక నుంచి ఎన్వీజీ టెక్నాలజీని ఐఏఎఫ్ వాడనున్నది. వాయు సేన తన ఎక్స్ అకౌంట్‌లో రెండు వీడియోలను అప్‌లోడ్ చేసింది. ఒక వీడియోలో.. ఎన్వీజీ ద్వారా విమానం సాఫ్ట్ ల్యాండింగ్ అయిన దృశ్యాలు ఉన్నాయి. మరో వీడియోలో.. విమానంలో లోపలి నుంచి దృశ్యాలను చూపించారు. రెండు వీడియోలు గ్రీన్ కలర్‌లో ఉన్నాయి. ఎన్వీజీ విజువల్స్ జనరల్‌గా ఇలాగే ఉంటాయి. హర్ కామ్ దేశ్ కే నామ్ అంటూ ఆ వీడియోలకు ఓ ట్యాగ్‌లైన్ కూడా ఇచ్చారు. ఇటీవల కార్గిల్‌లో సీ130-జే విమానాన్ని కూడా రాత్రి పూట ల్యాండ్ చేసిన విషయం తెలిసిందే.

# బెంగుళూరులోని ప్రఖ్యాత హోటళ్లకు బాంబు బెదిరింపు కాల్స్

**బెంగుళూరు, నేటిధాత్రి:**
కర్నాటక రాజధాని బెంగుళూరులో ఉన్న మూడు పెద్ద హోటళ్లకు బాంబు బెదిరింపు( మెయిల్స్ వచ్చాయి. దీంట్లో ప్రఖ్యాత ఒటెరా హోటల్ కూడా ఉన్నది. ప్రస్తుతం ఒటెరా హోటల్ వద్ద బాంబు స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సౌత్ ఈస్ట్ బెంగుళూరు డీసీపీ తెలిపారు. బధువారం రోజున ఢిల్లీలో కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. నార్త్ బ్లాక్ ప్రాంతంలో ఆ కాల్స్ వచ్చినట్లు తేలింది. హోంమంత్రి ఆఫీసు ఉండే ఆ ప్రాంతంలో బెదిరింపులు వచ్చాయి. కానీ ఆ బెదిరింపులు ఉత్తవే అని అధికారులు గుర్తించారు. మే 14వ తేదీన బెంగుళూరులోని 8 స్కూళ్లకు కూడా బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఆ కాల్స్‌ను కూడా



ఉత్తవే అని అధికారులు తేల్చారు.



# ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు

మహారాష్ట్రలోని డొంబివ్లి ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ముంబై సమీపంలోని డొంబ్లివిలోని ఎంఐడీసీ ప్రాంతంలోని ఫ్యాక్టరీలో గురువారం మంటలు ఎగిసిపడ్డాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఫ్యాక్టరీలోని ఓ బాయిలర్‌లో పేలుడు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న నాలుగు అగ్నిమాపక యంత్రాలు మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. ప్రాథమిక దర్యాప్తు అనంతరం ఈ దుర్ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలుగుచూస్తాయని అధికారులు వెల్లడించారు.


FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News
24-05-2024 నేటిధాత్రి

# సినిధాత్రి

## కాజల్ అగర్వాల్ ఔ సత్యభామ విడుదల వాయిదా

టాలీవుడ్ బ్యూటీ కాజల్ అగర్వాల్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం సత్యభామ (%ఖ్ఝుఎఝ్మిఝు%). సుమన్ చిక్కాలా డైరెక్షన్‌లో 60గా తెరకెక్కుతోంది. మే 31న థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ సినిమా మరో తేదీకి వాయిదా పడింది. సత్యభామ జూన్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలియజేస్తూ మేకర్స్ కొత్త పోస్టర్ విడుదల చేశారు. కాజల్ స్టైలిష్ కాప్ అవతార్‌లో యాక్షన్ మోడ్‌లో ఉన్న రిలీజ్ అప్‌డేట్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అరమ్ ఆర్ట్స్ బ్యానర్‌పై బాబీ టిక్కా నిర్మిస్తున్నారు. శ్రీచరణ్ పాకాల మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూరుస్తున్నారు. ఈ చిత్రంలో ప్రకాశ్ రాజ్, నాగినీడు, హర్షవర్దన్, రవి వర్మ, అంకిత్ కొయ్య, సంపద ఎన్, ప్రజ్వల్ ఎద్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే మేకర్స్ కాజల్ స్టైలిష్ గన్ లోడ్ చేసి పేలుస్తున్న విజువల్స్‌తో డిజైన్ చేసిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో భయంతో పరిచయం లేని సత్యభామ అనే పోలీసాఫీసర్‌గా కాజల్ కనిపించబోతుందని గ్లింప్స్, టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. ప్రతి పాత్ర ఒక ప్రయాణమే, కానీ సత్యభామ నిజంగా ఒక విప్లవం. ఈ జూన్‌లో న్యాయం కేవలం విధి కాదు.. ఇది ఒక వాగ్దానం. అంటోంది మేకర్స్ టీం.





## టాలీవుడ్ హీరోలకు షాక్.. తెలంగాణలో రద్దు కానున్న బెనిఫిట్ షోలు..?



తెలంగాణలో ప్రస్తుతం సింగిల్ స్క్రీన్ సినిమా థియేటర్లు మూతపడిన విషయం తెలిసిందే. గత కొన్ని నెలలుగా టాలీవుడ్‌లో పెద్ద సినిమాలేవి విడుదల లేకపోవడం, ఓ పక్క ఎన్నికలు, మరో పక్క ఐపీఎల్ ఉండటంతో స్టార్ హీరోల సినిమాలు సమ్మర్ నుంచి వాయిదా వేసుకున్నారు. అయితే ఈ ఎఫెక్ట్ సింగిల్ స్క్రీన్ సినిమా థియేటర్లపై పడింది. ఇక సింగిల్ స్క్రీన్ థియేటర్‌లలో ప్రేక్షకులు రాకపోవడంతో థియేటర్స్ భారీ నష్టాలను చవిచూస్తున్నాయి. ఈ నష్టాలను పూడ్చడానికి తెలంగాణలోని సింగిల్ స్క్రీన్ థియేటర్స్ అన్ని ఓ నిర్ణయానికి వచ్చాయి. సమ్మర్ అయిపోయే వరకు ఓ రెండు వారాల పాటు థియేటర్స్ క్లోజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే థియేటర్స్ మూతపడిన షాక్ నుంచి తేరుకొనేలోపే టాలీవుడ్ హీరోలకు మరో ఊహించని షాక్ తగిలింది. తెలంగాణ వ్యాప్తంగా బెన్‌ఫిట్ షోలు రద్దుకానున్నట్లు తెలుస్తోంది. నైజాంకి చెందిన ఎగ్జిబిటర్లు ఒక కొత్త నిర్ణయం తీసుకున్నారు. పర్సంటేజ్ విషయంలో తమ డిమాండ్లు నెరవేరే వరకు తెలంగాణ రాష్ట్రంలో బెనిఫిట్ షోలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. మల్టీప్లెక్స్ తరహాలో తమకు కూడా పర్సంటేజ్ ఇవ్వాలని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తూన్న విషయం తెలిసిందే. అయితే ఈ డిమాండ్‌ను నిర్మాతల మండలి లైట్ తీసుకోవడంతో బెన్‌ఫిట్ షో రద్దు చేయలానే నిర్ణయానికి వచ్చారు ఎగ్జిబిటర్లు. దీనికి జూన్ 01వ తేదీ వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. అయితే కల్కి, పుష్ప 2, గేమ్ చేంజర్, భారతీయుడు లాంటి సినిమాలకు మాత్రం బెనిఫిట్ షోలు ప్రదర్శిస్తామని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్లు పేర్కొన్నట్లు తెలుస్తుంది. కాగా.. దీనిపై తెలుగు నిర్మాతల మండలి స్పందిచాల్సి ఉంది. మరోవైపు బెన్‌ఫిట్ షోలు రద్దు చేయడం వలన స్టార్ హీరోలకు పెద్ద దెబ్బపడుతుందని సమాచారం. బెనిఫిట్ షోలు లేకపోతే %ా% సినిమా బృందానికి తీవ్ర నష్టమే కాకుండా%ా% సినిమాపై హైప్ కూడా తగ్గిపోతుందని.. సినిమా ఫస్ట్ టాక్ వచ్చేదే బెనిఫిట్ షో వలన అని.. దానినే రద్దు చేస్తే ప్రేక్షకులలో సినిమాలపై ఆసక్తి తగ్గుతుందని నిర్మాతల మండలి ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.

## యక్షిణి ట్రైలర్ టైం ఫిక్స్ చేసిన బాహుబలి మేకర్స్

బాహుబలి ఫ్రాంచైజీని తెలుగు ప్రేక్షకులకు అందించిన ఆర్కా మీడియా వర్క్స్ ఇటీవలే కొత్త వెబ్ సిరీస్‌ను ప్రకటించిందని తెలిసిందే. ఈ వెట్ సిరీస్ యక్షిణి టైటిల్‌తో వస్తుండగా.. ఇప్పటికే టైటిల్ లుక్ పోస్టర్ కూడా విడుదల చేశారు. పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం డిస్నీ ప్లస్ హాట్ స్టార్ తెరకెక్కిస్తున్న యక్షిణి మూవీని జోహార్, కోటబొమ్మాళీ పీఎస్ సినిమాలను తెరకెక్కించిన తేజ మర్ణి డైరెక్ట్ చేస్తున్నాడు. యక్షిణిలో వేదిక లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. మంచు లక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సిరీస్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. సోషియా ఫాంటసీ సిరీస్ మరోసారి తెరపైకి వచ్చింది. వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ట్రైలర్‌ను రేపు మధ్యాహ్నం 1:30 గంటలకు లాంఛ్ చేయనున్నారు. ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో ప్రీమియర్ డేట్‌ను ప్రకటించనున్నారట. పాన్ ఇండియా సిరీస్‌గా వస్తోన్న యక్షిణి కి సంబంధించి మరిన్ని వివరాలపై రాబోయే రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.



## ఏంటీ కీర్తిసురేశ్ లిప్‌లాక్ సీన్‌కు ఓకే చెప్పిందా..?

మహానటి సినిమాతో తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. ఈ సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న కీర్తిసురేశ్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న బేబీ జాన్ లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. కాగా ఈ మూవీలో కీర్తిసురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి బీటౌన్‌గా హాట్ టాపిక్‌గా మారింది. మరి లిప్‌లాక్ సీన్ వార్తలపై కీర్తిసురేశ్ ఏదైనా క్లారిటీ ఇస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు. బేబీ జాన్‌లో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రాన్ని మే 31 2024 ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. ఈ భామ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది.




# ఎస్ఆర్‌ఎచ్ - ఆర్ఆర్ క్వాలిఫయర్ - 2 కు

# వర్షం ముప్పు!

## మ్యాచ్ రద్దయితే...?



ఐపీఎల్ 2024 సీజన్ తుది దశకు చేరింది. మరో రెండు మ్యాచ్‌లతో ఈ టోర్నీకి తెరపడనుంది. ఇప్పటికే క్వాలిఫయర్-1లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఓడించిన కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) ఫైనల్ చేరగా.. ఎలిమినేటర్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)ని ఓడించిన రాజస్థాన్ రాయల్స్.. క్వాలిఫయర్-2కు సిద్ధమైంది. క్వాలిఫయర్-1లో ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో చెన్నై వేదికగా శుక్రవారం జరిగే క్వాలిఫయర్-2లో రాజస్థాన్ రాయల్స్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఆదివారం ఇదే వేదికగా జరిగే ఫైనల్లో కేకేఆర్‌తో తలపడనుంది.

చెన్నైలో భారీ వర్షాలు..

అయితే క్వాలిఫయర్-2 మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. ప్రస్తుతం తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై నగరంతో పాటు 7 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. 48 గంటల పాటు(మే 23, 24) భారీ నుంచి అతి భారీ




వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ(ఐఎండీ) హెచ్చరించింది.

నైరుతి బంగాళఖాతంలో అల్పపీడనం ఏర్పడునున్నట్లు కూడా వాతావరణ శాఖ పేర్కొంది. 48 గంటల్లో ఇది వాయుగుండగా మారుతుందని పేర్కొంది. దీని ప్రభావంతోనే భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. చెన్నై వేదికగానే క్వాలిఫయర్-2తో పాటు ఫైనల్ జరగాల్సి ఉంది. ఈ రెండు మ్యాచ్‌లకు వర్షం ముప్పు పొంచి ఉంది.

### వర్షంతో మ్యాచ్ రద్దయితే....

సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య శుక్రవారం జరిగే క్వాలిఫయర్-2 మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగిస్తే రిజర్వ్‌డే అయిన మరుసటి రోజు ఆటను కొనసాగిస్తారు. క్వాలిఫయర్-2తో పాటు ఫైనల్‌కు కూడా రిజర్వ్ డేను కేటాయించారు. ఒకవేళ రిజర్వ్ డే కూడా మ్యాచ్ జరగకపోతే.. పాయింట్స్ టేబుల్‌లో టాప్‌లో ఉన్న జట్టు ఫైనల్ చేరుతుంది. ఈ లెక్కన సన్‌రైజర్స్ హైదరాబాద్.. కేకేఆర్‌తో ఫైనల్ మ్యాచ్ ఆడనుంది.

ఒక వేళ ఫైనల్ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయితే.. రిజర్వ్ డే కూడా సాధ్యం కాకపోతే టేబుల్ టాపర్ అయిన కేకేఆర్‌ను విజేతగా ప్రకటిస్తారు. అయితే ఐపీఎల్ చరిత్రలో ఏ సీజన్ ఫైనల్ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దవ్వాలి. గతేడాది అహ్మదాబాద్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. దాంతో రిజర్వ్ డే మ్యాచ్ కొనసాగించారు. ఈ మ్యాచ్‌లో సీఎస్‌కే విజయం సాధించి ఐదో టైటిల్‌ను సొంతం చేసుకుంది.



## 20 వేల డాలర్లకు ఒక టికెట్

### ఇండోపాక్ క్రికెట్ మ్యాచ్ ..

ఇండియా, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ అంటేనే హైవోల్టేజ్ గేమ్. ఇక ఆ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు క్రికెట్ అభిమానులు ఎగబడుతుంటారు. నిజానికి ఈ రెండు దేశాల మధ్య ప్రస్తుతం ద్వైపాక్షిక సిరీస్‌లు లేవు. కానీ అప్పుడప్పుడు ఈ రెండు జట్లూ..ఐసీసీ టోర్నీల్లో తలపడుతుంటారు. అయితే వచ్చే నెలలో అమెరికాలో జరగనున్న టీ 20 వరల్డ్‌కప్‌లో దాయది సమరం జరగనున్నది. జూన్ 9వ తేదీన జరగనున్న ఈ మ్యాచ్‌కు ఫుల్ క్రేజీ ఉంది. ఇక ఆ మ్యాచ్ టికెట్లను భారీ ధరకు అమ్మేస్తున్నారు. ఒక్కొక్క టికెట్‌ను 20 వేల డాలర్లు అంటే సుమారు 17 లక్షలకు ఒక టికెట్‌ను అమ్ముతున్నట్లు తెలుస్తోంది. అధిక ధరలకు టికెట్లను అమ్మడాన్ని ఖండిస్తూ ఐపీఎల్ మాజీ చైర్మెన్ లలిత్ మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు చేశారు.

న్యూయార్క్‌లోని నాసౌ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనున్న మ్యాచ్‌కు భారీ ధరకు టికెట్లు అమ్ముతున్నారని, క్రికెట్ ఆటను ప్రోత్సహిస్తున్నారా లేక ఆ క్రీడను అడ్డుకుంటున్నారా అని లలిత్ మోదీ ప్రశ్నించారు. డైమండ్ క్లబ్‌కు చెందిన టికెట్లను 20 వేల డాలర్లకు అమ్మడం షాక్‌కు గురిచేస్తోందన్నారు. క్రికెట్‌ను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో అమెరికాలో వరల్డ్‌కప్‌ను నిర్వహిస్తున్నారని, కానీ లాభాలు ఆర్జించేందుకు కాదు అని లలిత్ మోదీ తెలిపారు. అనేక వెబ్‌సైట్లు క్రికెట్ మ్యాచ్‌లకు చెందిన టికెట్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై ఇప్పటి వరకు ఐసీసీ అధికారికంగా స్పందించలేదు.



# ఈ నోటి దురుసే..
# నీ కెరీర్‌ను నాశనం చేసింది!

## అంబటి రాయుడిపై ఆర్‌సీబీ ఫ్యాన్స్ ఫైర్!

టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడిపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 4 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి ఇంటిదారి పట్టింది. అసలే తమ అభిమాన జట్టు ఓడిపోయిందనే బాధలో ఉన్న ఆర్‌సీబీ ఫ్యాన్స్‌కు రాయుడు మాటలు మరింత కోపాన్ని తెప్పించాయి. దాంతో సోషల్ మీడియా వేదికగా ఈ స్టార్ ఆటగాడిని ఆర్‌సీబీ ఫ్యాన్స్ ఏకిపారేస్తున్నారు. జుగుప్సాకరమైన రీతిలో ట్రోల్ చేస్తున్నారు.

### అసలేం జరిగిదంటే..?

చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో సంచలన ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ.. అసాధారణ విజయంతో పాటు ప్లే ఆఫ్స్ బెర్త్‌ను దక్కించుకుంది. వరుసగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి అసాధ్యమనుకున్న ప్లే ఆఫ్స్ బెర్త్‌ను సుసాధ్యం చేసుకుంది. దాంతో ఆర్‌సీబీ ఆటగాళ్లతో పాటు అభిమానులు తెగ సంబరాలు చేసుకున్నారు.


చెన్నై ఓడిపోయిందనే బాధ ఒకవైపు.. ఆర్‌సీబీ సంబరాలు మరోవైపు రాయుడికి ఆగ్రహాన్ని తెప్పించాయి. అప్పుడే ఆర్‌సీబీ విజయాన్ని రాయుడు ఎగతాళి చేస్తూ మాట్లాడాడు. అంతేకాకుండా ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడాలని కోరుకున్నాడు.

### సెలబ్రేషన్స్‌కు కప్ ఇవ్వరు..

తాజాగా రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించడంతో మరోసారి తన అక్కసును వెళ్లగక్కాడు. సంబరాలు, దూకుడుతో ఐపీఎల్ ట్రోఫీలను గెలవలేరని, కీలక మ్యాచ్‌ల్లో విజయం సాధించాలని ఎద్దేవా చేశాడు. 'సంబరాలు, దూకుడుతో ఐపీఎల్ ట్రోఫీలు గెలవలేరు. టైటిల్ సాధించాలంటే ప్లేఆఫ్స్‌లో బాగా ఆడాలి. కీలక మ్యాచ్‌లు గెలవాలి' అని రాయుడు అన్నాడు.

ఈ వ్యాఖ్యలు ఆర్‌సీబీ అభిమానులు తీవ్రంగా బాధించాయి. రాయుడు అంతర్జాతీయ క్రికెటర్ ఎలా అయ్యాడో? అర్థం కావడం లేదని, అతను ఇంకా చిన్న పిల్లాడిలా ప్రవర్తిస్తున్నాడని మండిపడుతున్నారు. ప్లే ఆఫ్స్‌కు ఏ మాత్రం అవకాశం లేని ఓ జట్టు.. అసాధారణ ప్రదర్శనతో వరుస విజయాలు సాధించి ఫలితాన్ని రాబట్టినప్పుడు సంబరాలు చేసుకోవడంలో తప్పు ఏం ఉందని ప్రశ్నిస్తున్నారు.

ఇక రాయుడు ఆర్‌సీబీ సంబరాలను అపార్థం చేసుకున్నాడని, సీఎస్‌కే కాకుండా ఆ పరిస్థితుల్లో మరే జట్టు ఉన్నా అలానే సంబరాలు చేసుకునేవారని స్పష్టం చేస్తున్నారు. ఈ విషయాన్ని రాయుడు ఎందుకు అర్థం చేసుకలేకపోతున్నాడో తమకు అర్థం కావడం లేదంటున్నారు. ఇలాంటి నోటి దురుసుతోనే రాయుడు తన కెరీర్‌ను నాశనం చేసుకున్నాడని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ట్విటర్ అంబటి రాయుడు ట్యాగ్ ట్రెండ్ అవుతోంది.



## ఐపీఎల్ కెరీర్‌కు గుడ్‌బై చెప్పిన దినేశ్ కార్తీక్

రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు బ్యాటర్ దినేశ్ కార్తీక్.. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు గుడ్‌బై చెప్పేశాడు. బుధవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ అతనికి చివరిది. ఇదే తన చివరి ఐపీఎల్ అని చెప్పిన కార్తీక్‌కు .. నిన్న మ్యాచ్ ముగిసిన తర్వాత తోటి ఆటగాళ్లు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. నిజానికి రిటైర్మెంట్ అంశాన్ని దినేశ్ కార్తీక్ సూటిగా చెప్పకపోయినా.. లీగ్‌ను ప్రసారం చేస్తున్న సంస్థ మాత్రం అతని రిటైర్మెంట్‌పై సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. దినేశ్ 16 ఏళ్ళ క్రితం టీ20 లీగ్‌లో ఎంట్రీ ఇచ్చారు. ఈ ఫార్మాట్‌లో అత్యద్భుత ఫినిషర్‌గా దినేశ్ కార్తీక్‌కు గుర్తింపు ఉన్నది.

ఐపీఎల్ డిజిటల్ బ్రాడ్‌కాస్టర్.. జియో సినిమా తన సోషల్ మీడియా పోస్టులో ఆర్సీబీ వికెట్ కీపర్‌కు నివాళి అర్పించింది. చేతి గ్లౌజ్‌లను తీసి .. ఆర్సీబీ క్రికెటర్లు, అభిమానుల వైపు కార్తీక్ చూపించాడు. స్టేడియం చుట్టూ తిరుగుతూ ప్రేక్షకులకు అభివాదం చేశాడు. భావోద్వేగానికి లోనవుతున్న కార్తీక్‌ను.. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ హత్తుకున్నాడు. డ్రెస్సింగ్ రూమ్ వద్ద .. కార్తీక్‌కు ఆర్సీబీ క్రికెటర్లు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు.

కార్తీక్ తన ఐపీఎల్ కెరీర్‌లో 257 మ్యాచ్‌లు ఆడి 4842 రన్స్ చేశాడు. దీంట్లో 22 ఫిఫ్టీలు ఉన్నాయి. 17 ఏళ్ల ఐపీఎల్ కెరీర్‌లో అతను ఆరు ఫ్రాంచైజీల తరపున ప్రాతినిధ్యం వహించాడు. 2008 తొలి ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరపున అతను అరంగేట్రం చేశాడు. 2011లో పంజాబ్‌కు వెళ్లాడు. ఆ తర్వాత ముంబై ఇండియన్స్, గుజరాత్ లయన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ఆర్సీబీ తరపున ఆడాడు.

ఈ ఏడాది సీజన్‌లో 15 మ్యాచుల్లో అతను 326 రన్స్ చేశాడు. 36.22 సగటుతో అతను బ్యాటింగ్ చేశాడు. స్ట్రయిక్ రేటు 187.36గా ఉన్నది.

## టీమిండియా హెడ్ కోచ్ రేసులో రికీ పాంటింగ్ !

భారత క్రికెట్ జట్టుకు చీఫ్ కోచ్ కావాలని బీసీసీఐ ఇటీవల ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే హెడ్ కోచ్ పదవి చేపట్టేందుకు బీసీసీఐకి చెందిన ఓ వ్యక్తి ఆస్ట్రేలియా క్రికెటర్ రికీ పాంటింగ్ ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆసీస్ దిగ్గర బ్యాటర్ రికీ కూడా కన్ఫర్మ్ చేశాడు. ప్రస్తుతం హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్ జూన్‌లో రిటైర్ అవుతున్నాడు. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ కోసం బీసీసీఐ వెతుకులాట ప్రారంభించింది.

మే 13వ తేదీన హెడ్‌కోచ్ పదవి కోసం బీసీసీఐ ప్రకటన ఇచ్చింది. ఐపీఎల్ జరుగుతున్న సమయంలో బీసీసీఐ అధికారులతో తనతో కోచ్ పదవి గురించి చర్చించినట్లు రికీ తెలిపాడు. దీని గురించి రిపోర్టులు వచ్చాయని, సోషల్ మీడియాలో ఇలాంటి వార్తలు వ్యాపిస్తుంటాయని, అయితే కోచింగ్ బాధ్యతల గురించి ఓ బీసీసీఐ వ్యక్తితో సంప్రదింపులు జరిగినట్లు పాంటింగ్ తెలిపాడు. సీనియర్ జట్టుకు కోచింగ్ బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తిగానే ఉన్నా.. ప్రస్తుతం కుటుంబంతో ఎక్కువ సమయం గడిపేందుకు ఇష్టపడుతున్నట్లు 48 ఏళ్ల రికీ వెల్లడించాడు.

గతంలో 2019లో ఆస్ట్రేలియా అసిస్టెంట్ కోచ్‌గా చేశాడు. టీ20 జట్టుకు తాత్కాలిక కోచ్‌గా కూడా చేశాడు. ప్రస్తుతం 2018 నుంచి ఐపీఎల్‌లో డీసీ జట్టుకు హెడ్‌కోచ్‌గా చేస్తున్నాడు. హెడ్‌కోచ్ పాత్రను పోషించేందుకు మరో ఆసీస్ బ్యాటర్ జస్టిన్ లాంగర్, లంక క్రికెటర్ జయవర్దనే, కివీస్ క్రికెటర్ ఫ్లెమింగ్ రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. భారత క్రికెటర్లలో గౌతమ్ గంభీర్ కూడా పోటీపడుతున్నట్లు తెలుస్తోంది.



# ఆరోగ్య ధాత్రి

## ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!



వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..

**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

## వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కవుట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

## అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!



బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.

## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు



మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..

**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

## తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.


అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

### వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

### పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.




ఇజ్రాయెల్– హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్–ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

### అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**
**విటమిన్–ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**
**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**
**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**
**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**
**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**
**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

